www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4,01,365 మంది ఓటర్లు.. తుది జాబితా విడుదల



**జనంతోడు, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. "నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం" అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

సంపుటి: 01 | సంచిక: 182 | హైదరాబాద్ | శనివారం | 25-10-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు



# ఘోర ప్రమాదం

బైక్‌ను ఢీకొనడంతో జరిగిన ప్రమాదం

హైదరాబాద్–బెంగళూరు మార్గంలో ప్రైవేట్ బస్సు దహనం

19 మంది మృతి, 12 మందికి గాయాలు

ప్రయాణికుల మధ్య భయం, కుటుంబాల ఆందోళన

డామన్ అండ్ డయ్యూ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న బస్సు

అన్ని అనుమతులు కలిగి ఉన్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు

43 సీట్ల సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చిన యాజమాన్యం

బస్సు ఫిట్‌గానే ఉందన్న రవాణా శాఖ

## కర్నూలు శివారు చిన్నటేకూరు దగ్గర ఘటన

## ప్రమాద సమయంలో బస్సులో 43 మంది

**కర్నూలు, సిద్దిపేట పవర్ :**

కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ వోల్వో బస్సు 41 మంది ప్రయాణికులతో బయలుదేరగా, కర్నూలు నగరానికి 20 కిలోమీటర్ల దూరంలో, కల్లూరు మండలం చిన్నటేకూరు ప్రాంతంలో అదుపుతప్పి ఓ స్కూటర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి బస్సు మొత్తం దగ్ధమైంది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికుల్లో చాలామంది గాఢ నిద్రలో ఉండటంతో బయటకు రాలేకపోయారు. ఈ ఘోర ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు దహనమై మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించారు. అలాగే, కొందరు అప్రమత్తమైన ప్రయాణికులు అత్యవసర ద్వారం ద్వారా బయటకు రాగలిగారు. సురక్షితంగా బయటపడిన వారిలో ఖమ్మం, నెల్లూరు, బెంగళూరు, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఉన్నారు.ఈ ఘటన పై కర్నూలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టినప్పటికీ, బస్సు పూర్తిగా దగ్ధమై మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాదానికి గురైన బస్సు పై గతంలో రెండు సార్లు రాష్ డ్రైవింగ్ చలాన్లు విధించి ఉన్నట్టు సమాచారం. ఇక ప్రమాదానికి సంబంధించి

..మిగతా 2లో

పోచారం పార్టీ మారడాన్ని

# కేసీఆర్ పర్సనల్గా తీసుకున్నా

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పోచారం జంప్

ప్రస్తుతం వ్యవసాయశాఖ సలహాదారు పదవి

పార్టీ మారి తప్పు చేశారని గులాబీ వర్గాల్లో అభిప్రాయం

పోచారంతో కలవలేకపోతున్న కాంగ్రెస్‌లోని ఓ వర్గం

పోచారం పార్టీ మారడాన్ని కేసీఆర్ పర్సనల్‌గా తీసుకున్నారా?

**హైదరాబాద్, సిద్దిపేట పవర్ :**

ఎప్పుడూ లేనిది... ఆ పెద్దాయన నోటి నుంచి చెప్పుతో కొట్టండి, చర్యలు తీసుకోండన్న మాటలు ఎందుకు వచ్చాయి? ఎప్పుడూ మిస్టర్ కూల్‌గా, పెద్దరికానికి కేరాఫ్ అన్నట్టుగా ఉండే ఆ లీడర్ ఇప్పుడెందుకు బ్యాలన్స్ తప్పారు? ఆయన తీవ్రమైన వత్తిడిలో ఉన్నారా? వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి సెంటిమెంట్ అస్త్రాల్ని బయటికి తీశారా? ఎవరా ఎమ్మెల్యే? ఏంటా స్టోరీ? తెలంగాణ పాలిటిక్స్‌లో పెద్దగా పరిచయం అక్కర్లేని నాయకుడు.. కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి. బీఆర్ఎస్ హయాంలో మంత్రిగా, అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేసిన పోచారం.. గత ఎన్నికల్లో కూడా కారు గుర్తు మీదే బాన్సువాడ ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ... తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి జంప్ చేసి... ప్రస్తుతం వ్యవసాయ శాఖ సలహాదారుగా నామినేటెడ్ పోస్ట్‌లో కొనసాగుతున్నారాయన. అయితే...పార్టీ మారి తప్పు చేశారంటూ లోకల్ గులాబీ వర్గాల్లో చాలా రోజుల నుంచి చర్చ నడుస్తోంది. నియోజకవర్గ ప్రజల్లోనూ ఇదే అభిప్రాయం ఉందన్నది ఓ వెర్షన్. అదే సమయంలో నిన్నటి వరకు పోరాటం చేసిన పోచారంతో.. ఇప్పుడెలా కలిసి పనిచేయాలంటూ... కాంగ్రెస్‌లోని ఓ వర్గం అంటీ ముట్టనట్టుగా ఉంటోందట. ఇలా రెండు పార్టీల్లోని కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యేకి దూరం పెరగడమే అసలైన విషాదం అంటున్నారు పరిశీలకులు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్... పోచారం శ్రీనివాసరెడ్డిని

..మిగతా 2లో



## నవీన్ యాదవ్ గెలిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధి

బోరబండలో సీతక్క స్ట్రీట్ కార్నర్ మీటింగ్

నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు

బీఆర్ఎస్‌పై సీతక్క తీవ్ర విమర్శలు

అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌కే ఓటేయండి

: సీతక్క పిలుపు



02

## బరిలో 58 మంది అభ్యర్థులు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు

నామినేషన్ విత్ డ్రా చేసుకున్న 23 మంది అభ్యర్థులు

పూర్తయిన నామినేషన్ ఉపసంహరణ

ప్రధాన పార్టీలతో సహా 81 మంది నామినేషన్

కాసేపట్లో బరిలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో గుర్తుల కేటాయింపు

02






## ఇకపై హత్య కేసులు పెడతాం

02

కర్నూలు బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్పందన

నిర్లక్ష్యంగా ఉంటే ట్రావెల్స్ యజమానులపై హత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక

ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్ లేని బస్సులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఈసీ కొత్త నిబంధనలు

బ్యాలెట్ యూనిట్‌పై అభ్యర్థి కలర్ ఫొటో

ఈసారి పోలింగ్ స్టేషన్ ఆవరణలో ఓటరు అసిస్టెంట్ బూత్‌లు

ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్ కౌంటర్

ఈవీఎంల సంఖ్య పెరగడంతో కంపార్ట్‌మెంట్ సైజు పెంపు




**హైదరాబాద్, సిద్దిపేట పవర్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు దేశంలో మరో 6 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికకు భారత ఎన్నికల సంఘం సరికొత్త మారదర్శకాలను విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అమలు చేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటి సారిగా అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థి

..మిగతా 2లో



## దమ్ముంటే పోలీసులు లేకుండా అశోక్‌నగర్ రా

ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదు

జిల్లా కేంద్రంలో బాకీ కార్డులతో యువతను ఏకం చేస్తాం

కాంగ్రెస్‌ను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడించాలి

మాజీ మంత్రి హరీశ్ రావు పిలుపు

**హైదరాబాద్, సిద్దిపేట పవర్**

ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు స్పష్టం చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తామని వెల్లడించారు. తెలంగాణ

..మిగతా 2లో




# దమ్ముంటే పోలీసులు లేకుండా అశోక్‌నగర్ రా

**మొదటిపేజీ తరువాయి**

నిరుద్యోగ జేఏసీ అధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో నిర్వహించిన కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, నిరుద్యోగుల పక్షాన ప్రత్యక్ష పోరాటం బీఆర్ఎస్ చేస్తున్నదని, మీకు అండగా ఉంటుందన్నారు. ఇచ్చిన మాట నిలుపుకోని కాంగ్రెస్ పార్టీని బాకీ కార్డులు ప్రశ్నిస్తున్నాయని చెప్పారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారని, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చారని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్ అని, రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయిందని హరీశ్ రావు దుయ్యబట్టారు. జూన్ 2న 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తాం అన్నారని, మాటలు బోగస్ హామీలు బోగస్ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నారని, గల్లా పెట్టెలు నింపుకుంటున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించిందని, నేడు ఈ ప్రభుత్వం గన్నులు పెట్టి బెదిరిస్తున్నదని ఆరోపించారు. లక్షా 64 వేల ప్రభుత్వ ఉద్యోగాలను బీఆర్ఎస్ ఇచ్చిందని,

గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యిందని, 95 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించామన్నారు. కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమేనని చెప్పారు. వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, జెన్కో, జీపీవో, పోలీస్, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వైఖరి అవలంభిస్తున్నదని ఆరోపించారు.




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఈసీ కొత్త నిబంధనలు

**మొదటిపేజీ తరువాయి**

కలర్ ఫొటోను ఈవీఎంలోని బ్యాలెట్‌లో డిస్‌ప్లే చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ వెల్లడించారు. ప్రతి 4 బ్యాలెట్ యూనిట్లకు ఒక వీవీ ప్యాట్‌ను వినియోగించేలా బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లను లింక్ చేసే ప్రాసెస్ ఇప్పటికే మొదలైనట్లు వెల్లడించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ల విత్ డ్రా గడువు ముగిసిన నేపథ్యంలో శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం జారీ చేసిన సరికొత్త నిబంధనలను వివరించారు. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో అమలు చేసిన నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్‌లోకి సెల్ ఫోన్‌ను అనుమతించడం లేదన్నారు. కానీ, పొరపాటున ఎవరైనా తీసుకెళ్తే పోలింగ్ స్టేషన్ బయట కౌంటర్ ఉంటుందని, అక్కడ సెల్ ఫోన్ డిపాజిట్ చేసి, ఓటు వేసేందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఓటు వేసిన తర్వాత కౌంటర్ నుంచి మీ సెల్ ఫోన్ మీరు తిరిగి చేసుకునే ఏర్పాట్లను చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లో కుడి వైపు పోలింగ్ స్టేషన్ నెంబర్‌తో పాటు వరుస సంఖ్యను కూడా గమనించేలా పెద్ద సంఖ్యలో ముంద్రించనున్నట్లు వెల్లడించారు.

**27న జూబ్లీహిల్స్‌కు 8 పారా మిలిటరీ**

నియోజకవర్గంలో మొత్తం 407 పోలింగ్ స్టేషన్లుండగా, వీటిలో 65 సమస్యాత్మకంగా ఉన్నందున పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా ముందు జాగ్రత్తగా ఈ నెల 27న 8 పారా మిలిటరీ దళాల కంపెనీలను రప్పించనున్నట్లు నగర పోలీస్ జాయింట్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ వెల్లడించారు. ఈ మొత్తం పారా మిలిటరీ కంపెనీలను క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాల్లో మోహరించనున్నట్లు తెలిపారు. ఉప ఎన్నిక షెడ్యూల్ జారీ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.2 కోట్ల 82 లక్షల 32 వేల 83 నగదును అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.



# ఘోర ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ ప్రభుత్వం బస్సు ప్రమాదంతో మరణించిన వారి ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున సహాయం అందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ప్రభుత్వ వైద్యసేవలు, సహాయక చర్యలు సమగ్రంగా తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. తదుపరి చర్యలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖల మంత్రులతో సమావేశం ఏర్పాటు కానున్నాయి. ఇందులో ప్రైవేట్ బస్సుల భద్రతా ప్రమాణాలు, వేగ నియంత్రణ పై కీలక నిర్ణయాలు తీసుకునేలా, బస్సుల ఓవర్ స్పీడ్ నివారించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ మధ్య పెరుగుతున్న పోటీ కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, దీన్ని నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# ఇకపై హత్య కేసులు పెడతాం

- కర్నూలు బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్పందన
- నిర్లక్ష్యంగా ఉంటే ట్రావెల్స్ యజమానులపై హత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక

**హైదరాబాద్, సిద్దిపేట పవర్**

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని, ఆ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో బస్సు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# నవీన్ యాదవ్ గెలిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధి

- బోరబండలో సీతక్క స్ట్రీట్ కార్నర్ మీటింగ్
- నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు
- బీఆర్ఎస్‌పై సీతక్క తీవ్ర విమర్శలు
- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌కే ఓటేయండి : సీతక్క పిలుపు



**హైదరాబాద్, సిద్దిపేట పవర్**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున మంత్రి సీతక్క ప్రచారం చేశారు. శుక్రవారం బోరబండలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ... నవీన్ యాదవ్ విజయం జూబ్లీహిల్స్ అభివృద్ధికి కొత్త మలుపు అవుతుందని సీతక్క అన్నారు. మూడు పర్యాయాలు ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ గెలిచినా, ఇప్పటికీ ప్రజలు నీటి సమస్యలు, డ్రైనేజ్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. "ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను స్వయంగా చూస్తున్నారు. కాబట్టి నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిస్తే జూబ్లీహిల్స్ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి," అని చెప్పారు. అంతేకాకుండా.. మీరు నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇస్తే, అభివృద్ధి, సంక్షేమ పథకాలు మీ ఇంటికే వస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, చవక గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని, ఒక్క జూబ్లీహిల్స్‌లోనే రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఇప్పుడు నవీన్ యాదవ్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కానీ ఒకప్పుడు కేసీఆర్ పార్టీకి శ్రీశైలం యాదవ్ కుటుంబం ఆర్థిక సహాయం చేసింది. ఆ కుటుంబాన్ని ఇప్పుడు విమర్శించడం ప్రజలు సహించరని అన్నారు. బీఆర్ఎస్‌లో రౌడీ షీటర్లు చేరారని, బాలికలను వేధించిన వారిని కేటీఆర్ దండం పెట్టి చేర్చుకుంటున్నారన్నారు. సొంత ఆడబిడ్డ కవితనూ వేధించిన కేటీఆర్, ఇతర ఆడబిడ్డలను ఎలా రక్షిస్తారు? అని ప్రశ్నించారు. ఈ గల్లీలో పుట్టి పెరిగిన నవీన్ యాదవ్‌ను గెలిపించండని, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి, కన్నీళ్లు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి అని పిలుపునిచ్చారు.

# బరిలో 58 మంది అభ్యర్థులు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు
- నామినేషన్ విత్ డ్రా చేసుకున్న 23 మంది అభ్యర్థులు
- పూర్తయిన నామినేషన్ ఉపసంహరణ
- ప్రధాన పార్టీలతో సహా 81 మంది నామినేషన్
- కాసేపట్లో బరిలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో గుర్తుల కేటాయింపు

**హైదరాబాద్, సిద్దిపేట పవర్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరగనున్న ఈ ఉప ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 81 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు కలిపి మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా, 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంతమంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే మొదటిసారి. గతంలో 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది, 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది పోటీ చేశారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతో పాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలో ఉన్నారు.

# పోచారం పార్టీ మారడాన్ని కేసీఆర్ పర్సనల్గా తీసుకున్నారా?

**మొదటిపేజీ తరువాయి**

లక్ష్మీపుత్రునిగా పిలుస్తూ.. చాలా గౌరవం ఇచ్చే వారట. కానీ... పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడకుండా మారిపోవడాన్ని జీర్ణించుకోలేక...ఈయన విషయంలో పర్సనల్‌గా తీసుకున్నట్టు చెప్పుకుంటున్నారు. అందుకే పోచారం టార్గెట్‌గా బీఆర్ఎస్ పావులు కదుపుతోందట. బాన్సువాడలో పార్టీని బలోపేతం చేసే దిశగా.. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డిని రంగంలోకి దింపారు. మరోవైపు పార్టీ ఫిరాయింపులపై సీరియస్‌గా న్యాయ పోరాటం జరుగుతున్న క్రమంలో...బాన్సువాడ ఎమ్మెల్యే పదవి పోవడం ఖాయమన్న ప్రచారానికి బాగా పదును పెట్టాయి గులాబీ శ్రేణులు. దీంతో పోచారం అనుచరగణంలో గందరగోళ పరిస్థితి పెరుగుతోందట. ఈ పరిస్థితిని తట్టుకోలేకే తాజాగా ఎమ్మెల్యే బరస్ట్ అయిపోయినట్టు చెప్పుకుంటున్నారు. ప్రెస్ మీట్ పెట్టి మరీ.... నా నిర్ణయం తప్పయితే.. చెప్పుతో కొట్టండి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు పోచారం శ్రీనివాస రెడ్డి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనకు మంచి మిత్రుడని చెప్పుకొచ్చారాయన. అభివృద్ధి కోసమే సీఎంను కలిశానని, తాను తీసుకున్న నిర్ణయం తప్పయితే ఇప్పుడే ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసేస్తానని ప్రకటించారు. బీఆర్ఎస్ గుర్తుతోనే ఎమ్మెల్యేగా గెలిచానని చెబుతూ... స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కూడా కుండ బద్దలు కొట్టారాయన. అయితే... ఆయన చెప్పడం వరకు బాగానే ఉన్నా... ఇప్పుడీ ఈ వాఖ్యలు ఎందుకు చేశారంటూ అటు గులాబీ, అటు కాంగ్రెస్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే.. సీనియర్ ప్రజాప్రతినిధి శ్రీనివాసరెడ్డి. ఆచితూచి మాట్లాడతారని పేరుంది. వివాదాస్పద వ్యాఖ్యలకు దూరంగా ఉంటారు. ఎన్ని విమర్శలు వచ్చినా... పార్టీ మారినప్పటి నుంచి ఇప్పటిదాకా ఫిరాయింపు పై నోరు విప్పలేదు. కానీ... ఇప్పుడు బాన్సువాడలో ప్రెస్ మీట్ పెట్టి మరీ...తప్పయితే చెప్పుతో కొట్టమనడం, నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరణ ఇవ్వడానికి బ్యాక్‌గ్రౌండ్ స్టోరీ వేరే ఉందా అన్న అనుమానాలు వస్తున్నాయి పొలిటికల్ పరిశీలకులకు. ఈ క్లారిఫికేషన్ ద్వారా... తాను టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పుకొచ్చే ప్రయత్నం చేసి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ప్రజల్లో సెంటిమెంట్ రగిలిచ్చే ప్రయత్నమని కొందరు అంటుంటే... పెద్దాయనేం చిన్న చిన్న వాటికి ఇలా స్పందించే టైపు కాదు, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకునే ఈ ప్రకటన చేశారన్నది ఇంకొందరి అభిప్రాయం. క్యాడర్‌లో గందరగోళానికి తెరదించి కాపాడుకునే ప్రయత్నం కూడా అయి ఉండవచ్చంటున్నారు. పార్టీ మారడంతో తనపై వచ్చిన వ్యతిరేకతను కొంత మేరకైనా తగ్గించుకునేందుకే...చెప్పుతో కొట్టండి, రాజీనామాకు సిద్ధం అనే ప్రకటనలు చేసి ఉండవచ్చన్నది విశ్లేషకుల అభిప్రాయం. పోచారం ప్రకటనపై అటు బీఆర్ఎస్ ఘాటుగా రిప్లై ఇచ్చేందుకు రెడీ అవుతోందట. పెద్దాయన వివరణ ఎంత వరకు పాజిటివిటీ తెస్తుందో చూడాలంటున్నారు పరిశీలకులు.



## బస్సు మిస్సయి... బతికిపోయిన నేవీ ఆఫీసర్..

- అద్దాల పగల కొట్టుకొని బయట పడ్డ మరో యువకుడు

**సికింద్రాబాద్, అక్టోబర్ 24 (సిద్దిపేట పవర్) :**

కర్నూల్ లో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో సికింద్రాబాద్ కు చెందిన నేవీ లెఫ్టినెంట్ కమాండర్ అదృష్టవశాత్తుగా తప్పించుకోగలిగారు. వివరాలు ఇవి.. సికింద్రాబాద్ చిలకలగూడ బడే మసీదు ప్రాంతానికి చెందిన సోమయ్య కుమారుడు తరుణ్ కుమార్ బెంగళూర్ లో నేవీలో లెఫ్టినెంట్ కమాండర్ గా పని చేస్తున్నాడు. దీపావళి సెలవులకు ఇటీవల సికింద్రాబాద్ లోని తమ ఇంటికి వచ్చిన తరుణ్ కుమార్(27) తిరిగి బెంగళూర్ వెళ్ళడానికి వేమూరి కావేరి బస్సులో టికెట్ నెంబర్ యూ2 బుక్ చేసుకున్నాడు. గురువారం రాత్రి సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద బెంగళూర్ బస్సు ఎక్కాల్సి ఉంది. అయితే శంషాబాద్ లో తనకు కొంత పని ఉందని, అక్కడే తాను బస్సును క్యాచ్ చేసి ఎక్కుతానని బస్సు డ్రైవర్ కు ఫోన్ చేసి చెప్పాడు. రాత్రి 11 గంటల 20 నిమిషాలకు కావేరి బస్సు శంషాబాద్ కు చేరుకుంది. తన పని ఇంకా పూర్తి కాలేదని, తాను ఇప్పుడు రాలేనని, వేరే బస్సులో వెళ్తానని డ్రైవర్ కు తరుణ్ కుమార్ చెప్పాడు. ఆ తర్వాత 40 నిమిషాలకు వేరే బస్సు ఎక్కిన తరుణ్ బెంగళూర్ వెళ్ళిపోయాడు. తాను ఎక్కాల్సిన బస్సు అగ్ని ప్రమాదానికి గురై 19 మంది చనిపోయినట్లు ఆ తర్వాత వార్త తెలుసుకున్న తరుణ్ తీవ్ర ఆందోళన చెందాడు. తనది బస్సు ఫ్రంట్ సీటు యూ2 అని, తాను బస్సు ఎక్కి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదోనని , ఆ దేవుడి దయ వలన బస్సు మిస్సయి, ప్రాణాలు దక్కాయని, అంతా మంచే జరిగిందని తరుణ్ బెంగళూర్ నుంచి ఫోన్ లో మాట్లాడుతూ అన్నారు. నేవీలో పనిచేస్తున్నందున తాను ఫోటో ఇవ్వలేనన్నారు.



**బస్సు అద్దాలు పగల కొట్టుకొని, బయట పడిన వేణుగోపాల్ రెడ్డి.....**

ప్యారడైజ్ వద్ద బస్సు ఎక్కిన అనంతపూర్ సత్యసాయి జిల్లా హిందూపురం కు చెందిన మూలింటి వేణుగోపాల్ రెడ్డి (25) బస్సు ప్రమాదానికి గురైన సమయంలో భారీ శబ్దానికి నిద్ర నుంచి లేచి బస్సు వెనక ఉన్న అద్దాన్ని పగలకొట్టి, బయట దూకి ప్రాణాలు కాపాడుకోగలిగాడు. ఆయన శుక్రవారం సాయంత్రం ఫోన్ లో మాట్లాడుతూ..బిజినెస్ పనిమీద గత మంగళవారం ఉదయం హైదరాబాద్ కు వచ్చానని, తిరుగు ప్రయాణంలో ఇలా జరిగిందని భయంకరమైన తన అనుభవాన్ని చెప్పాడు. బస్సులో తన సీటు నెంబర్ యూ21 అని, ఇది బస్సు వెనకాల ఉంటుందన్నారు. బస్సు ముందు భాగంలో మంటలు ఎగిసిపడటంతో ముందు కూర్చున్న ఎవరూ కూడ తప్పించుకోలేకోయారని చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో అంతా గాఢ నిద్రలో ఉన్నామన్నారు. బస్సులో నుంచి దూకిన తర్వాత అంబులెన్స్ కు ఫోన్ చేస్తే వెంటనే రాలేదని, వేరే వ్యక్తితో కలసి మరో వాహనంలో సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రి కి వెళ్ళి ఫస్ట్ ఎయిడ్ చేయించుకొని, మెల్లిగా హిందూపురం కు చేరుకున్నానని పేర్కొన్నారు. అంతా ఆదేవుడి దయ వలన పెను ప్రమాదం నుంచి బయట పడ్డానని తెలిపారు.

## బక్కి బాలనర్సు పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ .బక్కి వెంకటయ్య

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 24ప్రతి నిది**

భూంపల్లి గ్రామం అక్బరు పేటభూంపల్లి మండలం ప్రమాదవశాత్తు గురై కాలు విరిగి చికిత్స పొందుతున్న భూంపల్లి గ్రామ వాస్తవ్యులు బక్కి బాలనర్సు పరామర్శించారు ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు మాజీ ఉపసర్పంచ్ పరస స్వామి, కాపర్ల మల్లయ్య,ఏర్మని కిష్టయ్య ఇతరులు ఉన్నారు.








# గజ్వేల్ పట్టణంలో డీసీసీబీ బ్యాంకు ప్రారంభం

- ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి
- గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

గజ్వేల్ పట్టణంలో ని జిల్లా సహకార బ్యాంకు డీసీసీబీ బ్యాంకు సీఈఓ యం శ్రీనివాస్ జి యం. కే జనార్దన్, డీజీయమ్ సి హెచ్ విశ్వేశ్వర్, డీజీయం. కే చంద్రశేఖర్ రెడ్డి, ఏజిమ్ యల్. సంగమేశ్వపర్ డీసీసీబీ బ్యాంకు మేనేజర్ యస్. సౌభాగ్య ఆధ్వర్యంలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యతిధులు గా ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి కొండపాక ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వంటిమామిడి ఏఎంసీ చైర్మన్ విజయ మోహన్ డీసీసీబీ బ్యాంకును వారి చేతుల మిధుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సహకార సంఘం బ్యాంక్ సేవలు ఇప్పుడు ప్రజలందరికి అందుబాటులో అన్ని రకాలుగా ఉన్నాయని, మహిళా సంఘాల గ్రూపులకు రెండు కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా సహకార బ్యాంకు సేవలు ప్రజలకు అందుబాటులో హౌసింగ్ లోన్స్ ఎల్ టి లోన్స్ బంగారం పై రుణాలు ఫిక్స్డ్ డిపాజిట్ ల్యాండ్ పై మట్కేజి లోన్స్ హార్వెస్టర్ లోన్స్ డైరీ ఫార్మ్ లోన్స్, క్రాప్ లోన్స్ లాకర్ సదుపాయాలు కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై ఇన్సూరెన్స్ మొబైల్ బ్యాంకింగ్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వీన్ తబ్స్ మ్ ఎం సౌమ్య బి శ్రీకాంత్,వి. అనిల్ రెడ్డి ఏ రాజశేఖర్ డ్వాక్రా మహిళా సంఘాల గ్రూప్ మహిళలు సీసీలు సి ఏలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 61 సంవత్సరాలు దాటిన విఆర్ఎ వారసులకు తక్షణమే ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వాలి

- విఆర్ఎల ప్రతినిధుల విజ్ఞప్తి

**సిద్దిపేట, అక్టోబర్ 24 :**

రెండు సంవత్సరాలుగా వాయిదాపడుతున్న ఉద్యోగ హామీలను నెరవేర్చాలని, 61 సంవత్సరాలు దాటిన విఆర్ఏ వారసులకు తక్షణమే ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వాలని విఆర్ఎల కుటుంబాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్ వద్ద విఆర్ఎల ప్రతినిధులు ఏఓ రహమాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న అప్పటి ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఎలకు పేస్కేల్ కల్పనతో పాటు వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీ అమలులో కొంతమందికే న్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసి, మిగతా 3,797 మంది విఆర్ఏ వారసులను మాత్రం నిర్లక్ష్యం చేస్తోందని పేర్కొన్నారు.




జీఓ నంబర్లు 81, 85 ప్రకారం తమకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో రెండు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని, కొందరు తమ కుటుంబ ఆస్తులను విక్రయించి లేదా అప్పులు తీసుకుని ఈ అవకాశానికి సిద్ధమయ్యారని చెప్పారు. ఉద్యోగాలు రాక ఆర్థిక ఇబ్బందులు, వడ్డీ బారాలు పెరగడంతో అనేక కుటుంబాలు మానసికంగా కుంగిపోయాయని, ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 340 మందికి పైగా విఆర్ఎలు ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం 20,555 మంది చేసే రెవెన్యూ పనులను 3,797 మంది విఆర్ఎలు మాత్రమే నిర్వహిస్తున్నారని, వారిలో కొందరు దశాబ్దం కంటే ఎక్కువ కాలంగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. వయసు పైబడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు ఇస్తే చదువుకున్న, అనుభవం ఉన్న యువత ప్రభుత్వ సేవల్లోకి రావచ్చని వారు అభిప్రాయపడ్డారు. విఆర్ఎల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు కుచ్చుల మహేష్, కార్యదర్శి బక్కి నర్సింలు, సుందర్, లక్ష్మణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జంగింటి బిక్షపతి

**చేర్యాల, అక్టోబర్ 24 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన మల్లిగారి మోహన్ లక్ష్మీ దంపతుల ద్వితీయ కుమార్తె గాయత్రి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ మండల నాయకులు జంగిటి బిక్షపతి..ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ఇంత చక్కగా చేసిన పెళ్లికి నన్ను ఆహ్వానించడం ఆనందంగా ఉంది అని, ఈ దంపతులు ఆనందంగా, ఆదర్శంగా, అన్యోన్యంగా ఉండాలి అని తెలిపారు.. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గోనెపల్లి మహేష్, పెద్ద ముత్తని రాజ శేఖర్, గడ్డం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు





## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**సిద్దిపేట, అక్టోబర్ 24 :**

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a ) నుండి (f) మరియు 22 (2) (a) & (b), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 25102025 ఉదయం 6:00 నుండి 09112025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 25102025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 09112025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 db (A), 45db (A), 65db (A), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ & కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ గారు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 BNS, సెక్షన్ 70(A), 70(B) 70 C, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# కొండపోచమ్మ ఆలయం వద్ద లడ్డు కొబ్బరికాయలు బహిరంగ వేలం

- శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆదాయం 88 లక్షల90 వేలు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా శ్రీకొండపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద దేవాదాయశాఖ అధికారులు, ఆలయ ఈఓ రవి కుమార్, కొండపోచమ్మ చైర్మన్ అను గీత ,రెనోవేషన్ పాలకమండలి సభ్యుల, పోలీస్ సిబ్బంది, గ్రామపెద్దలు, పూజారుల సమక్షంలో శుక్రవారం బహిరంగ వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో కొబ్బరికాయలు అమ్మవారి ఒడిబియ్యం లడ్డు పులిహోర పువ్వుల దుకాణం కొబ్బరి ముక్కల సేకరణ వేలం పాట నిర్వహించారు. బహిరంగ వేలంలో కొబ్బరికాయలు పూజాసామాగ్రి విక్రయించుకునే హక్కును తీగుల్ నర్సాపూర్ కు చెందిన బోయిని కిషన్ రూ.23 లక్షల 10 వేల వేలంపాడి దక్కించుకున్నారు.అమ్మవారి ఒడిబియ్యం, చీరల సేకరణ ను డి.మహేష్ రూ. 25 లక్షల 70 వేలు, కొబ్బరిముక్కల సేకరణ బసవరాజు రూ.7లక్షల.90 వేలు, లడ్డు పులిహోర శ్రీకర్ రెడ్డి రూ.30లక్షల 20వేలు దేవాలయం ముందు పువ్వుల దుకాణం నవీన్ రూ.2 లక్ష లకు వేలంపాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ వేలంలో వచ్చిన ఆదాయాన్ని అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమచేసి ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్, పాలక మండలి సభ్యులు కోట ఆశయ్య, చెక్కల నరేష్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ మహేందర్రెడ్డి, సిబ్బంది కనకయ్య, హరిబాబు, అంజయ్య, చందు, అర్చకులు గోవర్ధన్, కొండయ్య, తిరుపతి, లక్ష్మణ్, రమేష్, ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మినర్సింహారెడ్డి, గ్రామస్తులు యాదగిరి, కనకారెడ్డి, శ్రీను, స్వామి, ఐలయ్య, కనకయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







## దౌలాపూర్ గ్రామంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

- **రైతులు ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలి**
- **మండల పశువైద్య అధికారి డాక్టర్ శ్వేత**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతి-నిధి:**

జగదేవపూర్ మండల కేంద్రంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సిద్దిపేట జిల్లా శాఖ ఆదేశాల అనుసారం జగదేవ పూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో ఏడవ విడత ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పశుసంవర్ధక కార్యక్రమంలో భాగంగా దౌలాపూర్ గ్రామంలో ఉచిత గాలి కుంట నివారణ టీకాలను వేయడం జరిగిందని ఇప్పటివరకు 150 తెల్ల పశువులు అలాగే సుమారుగా 195 నల్ల పశువులకు ఇప్పటివరకు టీకాలను వేయడం జరిగిందని రైతులు ఉచిత నిరోధక టీకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ధర్మారం నిర్మల్ నగర్ అలీరాజపేట పీర్లపల్లి గ్రామాలలో ఇప్పటికే వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బొల్లు ఐల్లయ్య చిలుకూరి చంద్రారెడ్డి ఆకారం రాము వేట్నారి సిబ్బంది హరిప్రసాద్ స్వామి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చిట్టాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు,ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోలిపేట సతీష్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 24 ప్రతి నిది**

చిట్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ,మరియు చైర్మన్ వెంకటయ్య సహకారం తో పాఠశాలలకు పెయింట్ వేయించడం జరిగింది పాఠశాలలకు పెయింట్ పనులు పూర్తయిన సందర్భంగా ఈరోజు చైర్మన్ వెంకటయ్య సోలిపేట సతీష్ రెడ్డి సందర్శించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం చైర్మన్ వెంకటయ్య మరియు సోలిపేట సతీష్ రెడ్డి ని శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య,నాయకులు జన్నారెడ్డి,సతీష్ ర్యాకం రాంచెంద్రం ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి లారీ నడిపిన డ్రైవర్ అరెస్ట్

- **టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్**

**సిద్దిపేట ప్రతినిధి అక్టోబర్: 24**




సిద్దిపేట పట్టణ శివారులోని రాజీవ్ రహదారి పై మద్యం సేవించి లారీ నడిపిన డ్రైవర్ ను అరెస్ట్ చేయడం జరిగింది. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ నిందితుల వివరాలు సంతోష్ తండ్రి తేజ్ రావు వయస్సు 40 సంవత్సరాలు, నివాసం బండారు కుంట, బీదర్, కర్ణాటక వృత్తి, డ్రైవర్ అని తెలిపారు. ఒక కంటేనర్ లారీ TG 15 U 1144 గల లారీ లో ఫ్లై ఆష్ లోడ్ ని గోదావరి ఖనీ, నుండి హైదరాబాద్ కు తీసుకోపోతున్న క్రమం లో గురువారం రాత్రి గోదావరిఖని వైన్స్ లో రెండు ఓసి క్వాటర్ బాటిల్స్ మద్యం కొనుక్కొని లారీ లో ఉంచుకొని శుక్రవారం గోదావరిఖని నుండి లారీ ని దాని డ్రైవర్ ఇష్టం వచ్చినట్లు, నియంత్రణ లేకుండా ప్రమాదకరం గా నడుపుతూ వస్తున్నా క్రమంలో దాని వెనుకాల వస్తున్నా ఒక అతను ఇట్టి కంటేనర్ లారీ గురించి డైల్ 100 కాల్ చేయగా, పెట్రో కార్ సిబ్బంది వెళ్లి ఇట్టి లారీ ని అపగా డ్రైవర్ పోలీస్ సిబ్బంది ని చూసి లారీ దిగి పొలాల్లో కి పారి పోయి ఒక బావి వద్ద ఆగి మీరు నా దగ్గర కి వస్తే బావిలో దుకేస్తా అని బెదిరించగా 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ వెళ్లి మరి కొందరి ని పిలిచి లారీ డ్రైవర్ ని పట్టుకొని బ్రీత్ అనలైజార్ తో చెక్ చేయగా ఫలితం 471 ఎంజి అని వచ్చింది, డ్రైవర్ ని ప్రథమ చికిత్స గురించి ప్రభుత్వ హాస్పిటల్ కు పంపి, ఇట్టి విషయం గురించి పెట్రో కార్ సిబ్బంది అయినా ఏ శంకర్ కాన్స్టేబుల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై అసిఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు, పై ముద్దాయి ని అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ కొరకు కోర్ట్, సిద్దిపేట లో హాజరు పరచనైనది. ఈ సందర్భంగా టూటౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా పెద్ద వాహనాలు మద్యం త్రాగి నడిపితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము అని చెప్పినారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ ఆసిఫ్, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.







## కావేరి విశ్వవిద్యాలయం కావేరి సీడ్ కంపెనీని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ శుక్రవారం వర్గల్ మండలంలోని కావేరి యూనివర్సిటీ కావేరి సీడ్స్ కంపెనీని సందర్శనకు రాగ జిల్లా కలెక్టర్ కె హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.ఈ రెండు సంస్థలు తమ తమ రంగాలలో సాధించిన అసాధారణ పురోగతి, విజయాలు, పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను యూనివర్సిటీ చాన్సిలర్ జీ.వి.భాస్కరరావు, వైస్ ఛాన్స్లర్ డాక్టర్ వి.ప్రవీణ్ రావు, సమక్షంలో ఈ సందర్శన సందర్భంగా గవర్నర్ పరిశీలిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధకులను కలిసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ ఉత్పత్తిని, సాంకేతికతను మరియు పరిశోధనలను అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగంలో తీసుకుంటున్న కార్యక్రమాల గురించి గవర్నర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మొదట కావేరి యూనివర్సిటీని సందర్శించి యూనివర్సిటీ ప్రొఫైల్ ను పరిశీలించారు. తదుపరి ఎంటమాలజీ , పాథాలజీ, సాయిల్ సైన్స్,బ్రీడింగ్ , ఫిజియోలజీ ల్యాబ్స్ ను విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో వివిధ రకాలైన డ్రోన్ టెక్నాలజీ ,రోబో టెక్నాలజీ, 3డి ప్రింటింగ్ ఏ.ఆర్ & వి.ఆర్ మోడల్స్, మరియు అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ ఆయన పరిశీలించారు.తర్వాత గవర్నర్ వర్మ కంపోస్ట్ కార్యక్రమాలను పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ రీసెర్చ్ సెంటర్లో టిష్యూ కల్చర్, జినోమిక్స్, స్పీడ్ బ్రీడింగ్, ప్లాంట్ హెల్త్ ల్యాబ్స్, జీన్ బ్యాంక్ లను సందర్శించి ఇవి చాలా అదునాతనంగా ఉన్నాయని అభినందించారు. కావేరి యూనివర్సిటీ చాన్సలర్ మాట్లాడుతూ గవర్నర్ సందర్శన విశ్వవిద్యాలయానికి ఒక గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల మొత్తం అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం తీసుకుంటున్న ప్రతిపాదనలు మరియు పథకాలను వివరించారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ కావేరి యూనివర్సిటీ పరిశోధనలో కొత్త దారిని చూపించడానికి కట్టుబడి ఉందని, కావేరి సీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఒక మనోబలం కలిగిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో వి.చంద్రకళ, వర్గల్ తాసిల్దార్ రఘువీరా రెడ్డి, ఏసిపి నరసింహులు, సిఐ మహేందర్ రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి. శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పొలసాని , అగ్రికల్చరల్ డీన్ ఏ .ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్, ప్రొఫెసర్లు,శాస్త్రవేత్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దళిత సంఘాల ఆధ్వర్యంలో టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తికి ఘన సన్మానం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

దళిత సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తికు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా చిప్పల యాదగిరి పొన్నల కుమారులు మాట్లాడుతూ , “ఐక్యంగా ఉంటే దళితులు అన్ని స్థాయిలకు ఎదుగుతారనీ. ఐక్యతే మన బలం, ఐక్యతే మనకు గౌరవం తెస్తుంది” అని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ, “జర్నలిస్టుల సమస్యలతో పాటు బహుజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తాన్నారు. టీజేయూ ప్రతి విలేకరికి అండగా నిలుస్తుందని దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాము” అన్నారు. నాయకులు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి .మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాసు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి వేగొండ. దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి. సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి. రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్ట రాజు. అభినవ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్. డిబిఎఫ్ ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు. తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి SGF పోటీలకు ఏంపికైన కాజీపూర్ విద్యార్థిని

**దుబ్బాక సిద్దిపేట పవర్ 24ప్రతి నిది**
**అక్బర్ పేట్ భూంపల్లి**



అక్బర్ పేట్ భూంపల్లి మండలం కాజీపూర్ గ్రామం ఉన్నత పాఠశాల స్కూల్ లో గేమ్స్ పెడరేషన్ SGF రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఏంపికైనా సిహెచ్ కీర్తి ఏంపికైనట్టు పాఠశాల పిజికలు డైరెక్టర్ నరేష్ తెలిపారు ఈ నెల 22న ప్రజ్ఞపూర్ ఉన్నత పాఠశాల మైదానం లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా పోటీలలో మంచి ప్రతిభ కనబరచి అండర్ 14బాలికల విభాగం లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఏంపికైంది ఈ సందర్బంగా సిహెచ్ కీర్తి ని ప్రధానో పాధ్యాయులు జగన్ మోహన్ రాజు మరియు ఉపాధ్యాయ బృందం అభినందిచారు భవిష్యత్తు లో కూడా మరింత గా రానించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో జీవన్ కుమార్ మధుసూదన్ రెడ్డి పద్మ స్వామి దన్.రాజ్ మరియు ఏర్మనీ దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయం

- **మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**జనంతోడు గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్: 24**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ శివాజీ నగర్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు నేతృత్వంలో మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంఛార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి లతో కలిసి ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ పాల్గొని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపన్న చేసిన సంక్షేమాన్ని మరవొద్దని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, ప్రతీ ఒక్క నిరుపేదతో పాటు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ ని గెలిపించాలన్నారు. సంక్షేమ సారథి, హైదరాబాద్ అభివృద్ధి ప్రదాత మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని నగర ప్రజలు బలంగా కోరుకుంటున్నారని వారు అన్నారు. ఇక్కడి ప్రజలు కేసీఆర్ పాలనను ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారని, ఎవరిని కదిలించిన కేసీఆర్ సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ఆయన నాయకత్వమే శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబాటుకు గురైన నగర బస్తీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏ విధంగా అభివృద్ధి చెందిందో మనందరికీ తెలుసు అని, ప్రపంచ స్థాయి పరిశ్రమలు, అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా నగరంలో మౌలిక వసతులు కల్పన, సామాన్య ప్రజలు సైతం ప్రశాంత వాతావరణంలో జీవించే విధంగా శాంతి భద్రతల పరిరక్షణ, నగరవాసులకు ఉపాధి మార్గాలు చూపే కేంద్రాల ఏర్పాటు వంటి ఎన్నో వసతులను కల్పించిన ఘనత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయమనే భావన కలుగుతుందని, మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరనే విషయం ప్రజలతో మాట్లాడితే తెలుస్తుందని వివరించారు. బీఆర్ఎస్ పార్టీపై, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన పనులు తప్ప ఇక్కడ కొత్తగా చేసిందేమీ లేదన్నారు. ఇక్కడ ఓటర్లు స్వచ్ఛందంగా తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు కోసం తమ వంతుగా కృషి చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నేతలు సప్పిడి శ్రీనివాస్, రమేష్ గౌడ్, బిమప్ప, సంతోష్, సత్య, అనిల్, నరేష్, చందు, దారా సింగ్, మల్లేష్, భారత్, బార సింగ్, బస్తి వాసులు, నియోజకవర్గ స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

